## రూ. 21 వేల కోట్ల రుణమాఫీ ఘనత ప్రజాప్రభుత్వానిదే : మంత్రి జూపల్లి



**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాత వార్త:** దేశంలో ఏక కాకంలో రూ. 21 వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత ప్రజా ప్రభుత్వానికే దక్కుతుంది అని పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గాంధీభవన్‌లో మీడియా మాట్లాడుతూ రైతు పండగ, సిఎం బహిరంగ సభను గ్రాండ్ సక్సెస్ చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు ఆయన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు రుణమాఫీ, సన్నాలకు రూ. 500 బోనస్ చారిత్రాత్మక నిర్ణయం అని స్వోత్కర్షలు చెప్పుకున్నారు. కాంగ్రెస్ పార్టీనే ప్రజలకు శ్రీరామ రక్ష అన్నారు. ఉమ్మడి పాలమూర్ జిల్లా అభివృద్ధికి ఏటా రూ. 20 వేల కోట్లు కేటాయిస్తానన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. స్వర్గీయ బూర్గుల రామకృష్ణారావు తర్వాత 70 ఏళ్లకు పాలమూర్ జిల్లాకు చెందిన రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. ఈ ప్రాంత వాసిగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే తపన రేవంత్ రెడ్డికి ఉంది. ఒకప్పటి వలసల జిల్లాను విద్యా, ఉద్యోగ, ఉపాధి , వ్యవసాయ, సాగునీటి రంగాల్లో అగ్రగామిగా నిలిపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతనిశ్చయంతో ఉన్నారు. నీటి పారుదల ప్రాజెక్ట్‌లకు సీఎం అవసరమైన నిధులు కేటాయిస్తున్నారు. రైతు పండగ సక్సెస్ కావడంతో బీఆర్ఎస్ నాయకులకు నిద్రపట్టడం లేదు.

**రైతు సదస్సు, పండగ అన్నదాతలకు దశాదిశ: యెన్నం**

మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రైతు సదస్సు, పండగ అన్నదాతలకు దశదిశ చూపిందన్నారు. గత ప్రభుత్వ హాయంలో వాయిదా పద్ధతిలో రుణమాఫీ చేస్తే ఒకేసారి రూ. 21 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. గిట్టుబాటు ధరతో పాటు బోనస్ ఇస్తుండంతో రైతులు హర్షిస్తున్నారు అని చెప్పారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం బాగుపడటం బీఆర్ఎస్ నేతలకు ఇష్టం లేదని, అడుగడుగునా అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నారని ఆయన అన్నారు.

## భవిష్యత్ తరాల మనుగడకు భూమిని కాపాడుకోవాలి

### దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త :** జీవమున్న ఏకైక గ్రహమైన భూమిని భవిష్యత్ తరాల మనుగడ కోసం జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన అవసరం ఉందని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. మనుషులకు ప్రాణాధారమైన గాలి, నీరు, నేల రోజురోజుకూ విషతుల్యమై ప్రాణాలను హరిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతీ ఒక్కరూ కాలుష్య నివారణ దిశగా ప్రభుత్వానికి సహకరించాలని పేర్కొన్నారు. డిసెంబర్ 2న జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం సందర్భంగా తన భావాలను పంచుకున్నారు. ఈ ఏడాది స్వచ్ఛమైన గాలి, పచ్చని భూమి, సుస్థిరమైన జీవనం వైపు అడుగు అనే నేపథ్యంతో కాలుష్య నియంత్రణపై రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి పెరుగుతున్న వాయు కాలుష్యంపై అవగాహన కల్పించడం, పారిశ్రామిక విపత్తుల నిర్వహణ, నియంత్రణపై చర్యలు చేపట్టడం, మానవ నిర్లక్ష్యం వల్ల రోజురోజుకీ పెరుగుతున్న కాలుష్యంతో సంభవిస్తున్న దుష్పరిణామాలను నివారించే దిశగా కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఏటా మన దేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా వాతవరణ కాలుష్యం కారణంగా సంభవిస్తున్న లక్షలాది మరణాలు కాలుష్య తీవ్రత ఏ స్థాయిలో ఉందో తెలియజస్తున్నదన్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కాలుష్య నియంత్రణ దినోత్సవం స్ఫూర్తితో ప్రతీ ఒక్కరు పర్యావరణ అనుకూల వస్తువులను వాడటంతో పాటు మొక్కలను నాటుతూ పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించాలన్నారు.

## కన్నడ సీరియల్ నటి శోభిత శివన్న ఉరేసుకుని ఆత్మహత్య

**హైదరాబాద్ (గచ్చిబౌలి), డిసెంబరు 1, ప్రభాతవార్త:** కన్నడ సీరియల్ నటి శోభిత శివన్న ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ప్రేమించి, పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకున్న శోభిత పెళ్లి అనంతరం భర్తతో కలిసి గచ్చిబౌలిలో నివాసం ఉంటున్నారు. కాగా ఆది వారం తెల్లవారు జామున తన ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. ఏడాదిన్నర క్రితం వివాహం చేసుకున్న నటి శోభిత గచ్చిబౌలిలోని శ్రీరాంనగర్ కాలనీలో నివాసం ఉంటూ నటనకు స్వస్తి చెప్పింది. ఘటన వివరాలిలా ఉన్నాయి. కన్నడ సినీపరిశ్రమలో ప్రముఖ సీరియల్ నటి శోభిత శివన్న(32) భర్త సుధీర్‌రెడ్డితో కలిసి గచ్చిబౌలి పరిధిలోని కొండాపూర్ శ్రీరాంనగర్ కాలనీ సి బ్లాక్‌లో ప్లాట్ నెంబరు 301లో నివాసం ఉంటుంది. శోభిత శివన్న గతంలో కన్నడ టెలివిజన్ రంగంలో పలు ప్రఖ్యాత సీరియల్స్‌లో నటించింది. ముఖ్యంగా శోభిత నటించిన బ్రహ్మగంతు, నినిదలే సిరియల్స్ కన్నడ రంగంలో ఎంతో ప్రాచుర్యం పొందాయి. శోభిత సీరియల్స్‌తోపాటు పలు కన్నడ సినిమాల్లోనూ నటించింది. శోభిత శివన్న 2023లో నగరంలోని తుక్కుగూడకు చెందిన సుదీర్‌రెడ్డిని ప్రేమించి, పెద్దలను ఒప్పించి కులాంతర వివాహం చేసుకుంది. సుదీర్‌రెడ్డి నగరంలోనే సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పని చేస్తున్నాడు. శనివారం రాత్రి భర్తతో కలిసి భోజనం చేసిన అనంతరం బెడ్ రూమ్‌లోకి వెళ్లింది. మరో బెడ్‌రూమ్‌లో భర్త సుధీర్‌రెడ్డి ఆఫీసు పని చేసుకున్నాడు. ఆదివారం ఉదయం 10 గంటల ప్రాంతంలో పనిమనిషి వచ్చి డోర్ కొట్టగా శోభిత లోపలి నుంచి డోర్ తీయలేదు. అనుమానం వచ్చిన భర్త సుధీర్‌రెడ్డి స్థానికులతో కలసి డోర్ బద్దలు కొట్టి చూడగా, గదిలో ఉన్న సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొని కనిపించింది. గచ్చిబౌలి పోలీసులు సంఘటనా స్థలికి చేరుకొని శోభిత మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. కాగా శోభిత తల్లిదండ్రులు వస్తేనే శోభిత ఆత్మహత్యకు గల కారణాలు తెలిసే అవకాశం ఉందని పోలీసులుభావిస్తున్నారు. కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేపట్టారు.



శోభిత శివన్న(ఫైల్)

# రూ.2 లక్షలుపైగా రుణాలపై దృష్టి

### ఇంతవరకూ రూ.20.61 వేల కోట్ల మాఫీ
### 25 లక్షలకు పైగా రైతులకు లబ్ధి
### ఇంకా చేయాల్సింది రూ.10,384 కోట్లు

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త** ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వ్యవసాయ పంట రుణాల మాఫీ ప్రక్రియ నాలుగో విడదల నిధులు విడుదల య్యాయి. ఈ నిధులను రాష్ట్రంలోని రేషన్ కార్డులు లేనివారు, కుటుంబ నిర్ధారణ కానివారు, ఆధార్ కార్డులో తప్పులు ఉన్నవారు, బ్యాంకు ఖాతల్లో పొరపాట్లు, పేర్లలో తప్పులు దొర్లిన రైతుల రైతుల రుణ ఖాతాలకు జమ చేయనున్నారు. తాజాగా విడుదల చేసిన 2,747 కోట్ల రూపాయలను రాష్ట్రం లోని 3,13,897 మంది రైతుల ఖాతాల్లో జమచేసే పనిలో అధికారులు నిమగ్న మయ్యారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా నాలుగు విడతలుగా 25 లక్షల మందికిపైగా రైతులకు రుణమాఫీ జరిగినట్లు అయిందని వ్యవ సాయ శాఖ వెల్లడించింది. ఇప్పటి వరకూ మూడు విడతలుగా రాష్ట్రంలోని 22.37 లక్షల మంది రైతుల రుణాల మాఫీ నిమిత్తం 17,933 కోట్ల రూపాయలను బ్యాంకులకు చెల్లించింది.

తాజాగా విడుదల చేసిన 2,747.67 కోట్ల రూపాయలతో కలిపి ఇప్పటి వరకూ 20.61 వేల కోట్ల రూపాయల మొత్తాన్ని బ్యాంకులకు చెల్లించినట ్లయింది. కాగా తెలంగాణలో రుణమాఫీ అర్హులు 42 లక్షల మంది ఉన్నారని, వీరికి రూ.2 లక్షల చొప్పున రుణమాఫీకి రూ.31వేల కోట్లు అవసరమని రాష్ట్ర ప్రభుత్వం గతంలో లెక్కలు వేసింది. ఇందుకు గాను 2024-25 వార్షిక అంచనా బడ్జెట్‌లో 26 వేల కోట్ల రూపాయలను కేటాయించింది. శనివారం నాటి నాలుగో విడత మాఫీతో కలిపి 25.35 లక్షల మంది రైతులకు రూ.20,616 కోట్ల రుణాలు మాఫీ చేసినట్లవుతుంది. కేటాయించిన బడ్జెట్‌లో ఇక మిగిలింది రూ.5384 కోట్లు మాత్రమే. ఇంకా 16.65 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయాల్సిన మొత్తం రూ.10,384 కోట్లు కాగా ఇంకా రూ.5 వేల కోట్లు అదనంగా అవసరం ఉంది.

కాగా 2 లక్షల రూపాయలకు పైబడి రుణాలు పొందిన రైతులకు కూడా 2 లక్షల రూపాయల లోపు మాఫీ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. 2 లక్షల రూపాయలకు పైన ఉన్న రుణాల మొత్తాన్ని వడ్డీతో సహా చెల్లించిన వారికి ఈ రుణ మాఫీ చేయాలని వ్యవసాయ శాఖ అధికారులు లెక్కలు సిద్ధం చేస్తున్నారు.

## ఎన్‌కౌంటర్లపై సిట్టింగ్‌జడ్జిచే న్యాయ విచారణ జరపాలి

### పౌరహక్కుల సంఘం డిమాండ్

**హైదరాబాద్ (సైఫాబాద్), డిసెంబరు 1, ప్రభాతవార్త:** ములుగులో జరిగిన బూటకపు ఎన్‌కౌంటర్‌పై సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ జరి పించాలని, చనిపోయిన ఏడుగురు మావోయిస్టుల మృతదేహాలకు నిపుణులైన వైద్య బృందంచే శవ పరీక్షలు నిర్వహించాలని తెలంగాణ పౌర హక్కుల సంఘం డిమాండ్ చేసింది. సిఎంగా రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన ఏడాదిలో 16 మందిని పోలీసులు ఎన్‌కౌంటర్ పేరుతో హత్య చేశారని, ఈ ఎన్‌కౌంటర్లన్ని ప్రభుత్వ హత్యలేనని సంఘం నాయకులు ఆరోపించారు. ఆదివారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.నారాయణరావు, ప్రతినిధులు చంద్రమౌళి, రాము, రాఘవేం ద్ర ‌నాథ్ తదితరులు మాట్లాడుతూ ఇది ఎన్‌కౌంటర్ల ప్రభుత్వమా? ప్రజాస్వామిక ప్రభుత్వమా? ప్రజలంతా గమనించాలని కోరారు.

ములుగులో జరిగిన ఎన్‌కౌంటర్‌పై పలు అనుమానాలు వ్యక్తం అవుతు న్నాయని, పోలీసులకు గాయాలు లేవని, చనిపోయినవారి మృతదేహాలు ఎన్ కౌంటర్‌లో చనిపోయిన విధంగా లేవని, చిత్రహింసలు పెట్టి కాల్చి చంపనట్లుగా ఉన్నాయని, ఇది ఎన్‌కౌంటర్ కాదని, అక్కడి గ్రామస్తులు చెపుతున్న ప్రకారం శనివారం రాత్రి అన్నంలో విషం పెట్టి స్పృహ తప్పిపోయిన తరువాత చిత్ర హింసలు పెట్టి ఎన్‌కౌంటర్ పేరుతో తుపాకులతో కాల్చి చంపినట్లుగా చెప్పారని వారు తెలిపారు. ఈ ప్రభుత్వం గత బిఆర్ఎస్ ప్రభుత్వం కంటే దుర్మార్గంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు.

ఇప్పటికైనా ప్రభుత్వం ఎన్‌కౌంటర్ హత్యా కాండలను ఆపాలని, ప్రజా స్వామ్యపాలన కొనసాగించాలని, ఉద్యమకారులతో శాంతి చర్చలు జరపాలని వారు డిమాండ్ చేశారు.




ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన వారి ఫొటోలను ప్రదర్శిస్తున్న నాయకులు

## స్టాక్ ఎక్ఛేంజి ట్రేడింగ్ చీటింగ్ కేసుల్లో రాజస్థాన్ సైబర్ నేరగాళ్ల అరెస్టు

**హైదరాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** స్టాక్ ఎక్చేంజిలో పెట్టుబడుల పేరిట అమాయకులను ఒక పథకం ప్రకారం మోసం చేస్తూ కోట్ల రూపాయలను దండుకుంటు న్న సైబర్ నేరగాళ్ల ముఠాల్లో రాజస్తాన్‌కు చెందిన ఇద్దరిని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అరెస్టు చేసింది. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి మూడు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిజి శిఖా గోయల్ ఆదివారం మీడియాకు విడుదల చేశారు. హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యాపారిని ఇటీవల కొందరు సైబర్ నేరగాళ్లు స్టాక్ ఎక్చేంజిలో పెట్టుబడుల పేరిట ఎనిమిది కోట్ల 14 లక్షల 48 వేల 621 రూపాయలను దోచుకున్నారు. దీనిపై బా ధితుడి ఫిర్యాదు మేరకు సైబర్ సెక్యూరిటీ బ్యూరో కేసు నమోదు చేసుకుని విచారణ చేబట్టగా దీని వెనుక విదేశాల్లో వున్న బడా నేరగాళ్ల హస్తం వుందని తేలింది. అ యితే వీరికి బ్యాంకు ఖాతాలు సమకూరుస్తున్న నేరగాళ్లు రాజస్తాన్‌లోని ఉదయ్‌పూర్ జిల్లా మంగ్రి ప్రాంతానికి చెందిన రాహుల్ దంగి (21) (ఇతనో చిన్నపాటి వ్యాపారి ) ఇదే జిల్లా ఆజాద్‌నగర్‌కు చెందిన రాహుల్ బోయ్‌గా తేలింది. ఇందులో రాహుల్ దంగి బడా నేరగాళ్లతో నేరుగా మిలాఖత్ అయినట్లు తేలింది. ఇతను శ్రీసావరియా ఫర్నీచర్ పేరిట ఓ దుకాణం నడుపుతూ కరెంటు బ్యాంకు ఖాతా కలిగివున్నాడు. ఇతని ఖాతాలో హైదరాబాద్ వ్యాపారి ఖాతా నుంచి సైబర్ నేరగాళ్లు దోచుకున్న 8.14 కోట్ల రూపాయల నగదులో 75 లక్షల రూపాయలు చేరింది.

కాగా రాహుల్ దంగి ఖాతా దేశ వ్యాప్తంగా జరిగిన మరో 37 సైబర్ నేరాలలో పాత్ర వహించిన ట్లు అధికారులు గుర్తించారు. వీటి ద్వారా మూడు కోట్ల 70 లక్షల రూపాయల సైబర్ నేరాల తాలూకు నగదు బదిలీ లావాదేవీలు జరిగాయి. ఇక ఇతని స్నేహితుడు రాహుల్ బోయ్ ఓ చిరుద్యోగి. ఇతను బడా సైబర్ నేరగాళ్లకు తనకు తెలిసిన వారి నుంచి కరెంటు బ్యాంకు ఖాతాలను సమకూరుస్తుంటాడు. ఇలా ఇతను ఐదు బ్యాంకు ఖాతాలను నేరగాళ్లకు సమ కూర్చాడు. ఇందులో రెండు ఖాతాల్లో నగదు బదిలీ అయ్యింది.

కాగా రాహుల్ దంగి, రాహుల్ బోయ్‌లు ఒక పద్ధతి ప్రకారం సోషల్ మీడియా ద్వారా స్టాక్ మార్కెట్లో పెట్టుబడుల పేరిట ప్రకట నలు ఇస్తుంటారు. ఈ ప్రకటనలను ఎవరైనా నమ్మితే వారితో ఆన్‌లైన్‌లో మాట్లాడి ఎరవేస్తారు. తాము సూ చించిన కంపెనీలలో పెట్టుబడులు పెడితే దండిగా లాభాలు వస్తాయని నమ్మిస్తారు. మొదట్లో కొంత లాభాలు వచ్చినట్లు చూపుతూ ఆ తరువాత భారీ పెట్టుబడులు పె ట్టాలని నమ్మించి బాధితుల నుంచి విడదల వారిగా కోట్ల రూపాయలను దండుకుని బిచాణా ఎత్తేస్తారు. ఈ క్రమంలోనే హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యాపారిని 8.14 కోట్ల రూపాయలను మోసం చేశారు. వీరిని ఉదయ్‌పూర్‌లో అరెస్టు చేసిన సైబర్ సెక్యూరిటీ పోలీసులు హైదరాబాద్‌కు తరలించి ఇక్కడి కోర్టులో హాజరు పరిచి రిమా ండుకు తరలించారు. వీరికి వెన్నుదన్నుగా వున్న బడా నేరగాళ్ల కోసం గాలిస్తున్నారు.

## వ్యవసాయ బావిలోపడి విద్యార్థి మృతి

**●పనుల కోసం విద్యార్థులను తీసుకెళ్లిన ట్యూషన్ టీచర్ వీరబాబు పరార్**

**అనంతగిరి డిసెంబరు 1, ప్రభాతవార్త:** సమీ కృత బాలుర వసతి గృహంలో విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడాల్సిన సిబ్బంది పర్య వేక్షణ లోపంతో ఓ విద్యార్థి నిండు ప్రాణం బలైంది వివరాలు ఇలా ఉన్నాయి మండలం శాంతినగర్ గ్రామంలో సమీకృత ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహం ట్యూటర్ బత్తుని వీరబాబు ఆదివారం ఇద్దరు హాస్టల్ విద్యా ర్థులను తన వ్యవసాయ పనుల నిమిత్తం టేకుచెట్లు నరికేందుకు తీసుకెళ్లాడు. చెట్లు కొట్టాక అక్కడే ఉన్న బావిలో ఈత కొట్టేందుకు ట్యూటర్‌తో పాటు పదో తరగతి చదువుతున్న చింతల పాలెం మండలం నక్కగూడేనికి చెందిన విద్యార్థి గూగులోత్ తిరుమలేష్ (15) బావిలోకి దూకాడు. ఈత రాదని మృతుడు తిరుమలేసి చెప్పినప్పటికీ నేనున్నాను నీకేం భయం లేదని బావి లోకి దూకమని చెప్పడంతో విద్యార్థి బావిలోకి దూకాడు కాగా ట్యూటర్ బావి నుంచి బయటకు వచ్చినప్పటికీ విద్యార్థి బయటకు రాక పోవడం గమనించిన ట్యూ టర్ బత్తిని వీరబాబుతోపాటు మరో విద్యార్థి సమాచారాన్ని గ్రామస్థులకు చేరవేశారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీస్ అధికారులు గంటల పాటు బావిలో వెదుకులాడగా విద్యార్థి మృతదేహం లభ్యమైంది. ఇదిలా ఉండగా సంఘటన ప్రదేశం నుంచి ట్యూటర్ వీరబాబు పారిపోవడం పట్ల మృతుడి విద్యార్థి కుటుంబ సభ్యులతోపాటు పలువురు అనుమాన వ్యక్తం చేస్తున్నారు. తమ బాబుని ఉద్దేశపూర్వకంగానే భావి వద్దకు తీసుకువచ్చి ఉంటాడని వారు ఆరోపిస్తున్నారు. బాబుకి ఈతరాదని తెలిసిన బావిలోకి దూకమని చెప్పడమేమిటి అని వారు ప్రశ్నిస్తున్నారు.

వార్డెన్ నిర్లక్ష్యంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చనిపోయిన విద్యార్థి కుటుంబ సభ్యులు డెడ్ బాడీని పోస్టుమార్టం తీసుకువెళ్లేందుకు నిరాకరించారు చావుకు కారణమైన వార్డెన్ తోపాటు, ట్యూటర్ బత్తిని వీరబాబు ఘటన స్థలానికి వచ్చి తమకు సమాధానం చెప్పాలాన్నారు. కాగా పోలీసులు జోక్యం చేసుకొని కుటుంబసభ్యులకు నచ్చ జెప్పి విద్యార్థి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోదాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలిం చారు. సంఘటనస్థలానికి జిల్లా అధికారి డీఎస్ ఏ లత కోదాడ రూరల్ సీఐ రజితరెడ్డి, ఎస్సై నవీన్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీధర్, అగ్నిమాపకఅధికారులు చేరుకున్నారు.



గుగులోత్ తిరుమలేష్(ఫైల్)



## మరో ఇద్దరు ఇస్కాన్ పూజారుల కిడ్నాప్!

**ఢాకా, డిసెంబరు 1:** ఇస్కాన్ ప్రధానపూజారి చిన్మయకృష్ణదాస్‌తోపాటు మరో పూజారి కిడ్నాప్ అయిన తర్వాత తాజాగా మరో ఇద్దరు పూజారులు అదృశ్యం అయ్యారని హిందూ మైనార్టీ సంఘాలు ఆరోపిస్తున్నాయి. కృష్ణ దాస్ తర్వాత శ్యామ్‌దాస్‌ప్రభును కూడా బంగ్లా పోలీసులు అరెస్టుచేసారు. మరో ఇద్దరు పూజారులు కూడా ఛట్టోగ్రామ్‌లో అదృశ్యం అయ్యారని ఇస్కాన్ కోల్‌కత్తా ప్రతినిధి రాధారామ్‌దాస్ ప్రకటించారు. ఇద్దరు పూజారుల ఫోటోలను పోస్టుచేసిన రాధారామ్‌దాస్ వీరిద్దరూ ఉగ్రవాదులుగా కనిపిస్తున్నారా అని ప్రశ్నించారు. వీరిని బంగ్లాదేశ్ పోలీసులే కిడ్నాప్‌చేసారని రాధారామ్ ఆరోపించారు. కృష్ణదాస్ అరెస్టు తర్వాత మరో ఇద్దరు శ్యామ్‌సుందర్‌బ్రహ్మచారి, రుద్రపతి కేశవ్‌దాస్‌బ్రహ్మచారిలను పుండరిక్ ధామ్‌నుంచి బంగ్లాదేశ్‌పోలీసులు అదుపులోకి తీసుకుని వెళ్లిపోయారన్నారు. వీరి అరెస్టుపై ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. కానీ ఇస్కాన్ భక్తుల్లో మాత్రం తీవ్ర ఆందోళన కలుగుతోంది. బంగ్లాదేశ్‌లో ఉన్న ఇస్కాన్ పూజారులు ఎవ్వరూ భారత్‌కు వెళ్లకుండా ఎయిర్‌పోర్టుల్లోనే అడ్డగిస్తున్నట్లు ఇస్కాన్ ఆరోపించింది. అంతకుముందు ఆదివారం ఉదయమే మున్నీసాహా అనే మహిళా జర్నలిస్టును కూడా బంగ్లా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అల్లరిమూకలు ఆమెను చుట్టుముట్టి బంగ్లాను ఇండియాలో భాగం చేసేందుకు కుట్రలుచేస్తున్నారంటూ పెద్దపెట్టున నిరసన వ్యక్తంచేయడంతో పోలీసులు రంగంలోకి దిగి ఆమెను అదుపులోకి తీసుకున్నట్లు తేలింది. మహిళా జర్నలిస్టు కావడంతో ఆమె ఆరోగ్యరీత్యా ఆమెను విడుదల చేస్తున్నామని, అయితే బెయిల్ తీసుకోవాలని ఆమెకు బంగ్లాపోలీసులు సూచించారు. బంగ్లాదేశ్‌లో వందలాది మంది జర్నలిస్టుల అక్రెడిటేషన్లు రద్దు చేసారని దక్షిణాసియా దేశంలో జర్నలిస్టులకు స్వేచ్ఛ లేనేలేదని ఫిర్యాదులు వెల్లువెత్తాయి.

## గోషామహల్ స్టేడియంలో నిర్మించనున్న ఉస్మానియా ఆస్పత్రిపై సిఎం సమీక్ష

### నోడల్ ఆఫీసర్‌గా దాన కిషోర్ నియామకం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 1:** గోషామహల్ స్టేడియంలో నిర్మించబోయే ఉస్మానియా ఆసుపత్రి పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం సాయంత్రం జుబ్లీహిల్స్‌లోని తన నివాసంలో సమీక్ష చేశారు. ఆసుపత్రి రహదారులపై సిఎం పలు సూచనలు చేశారు. రహదారుల నిర్మాణం కోసం తక్షణమే సర్వే ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేశారు. ఆసుపత్రికి కావాల్సిన మౌలిక సదుపాయాలు తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ కోసం సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అన్నీ శాఖలతో సమన్వయం కోసం నోడల్ ఆఫీసర్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి దాన కిషోర్ నియామకం చేశారు. సిఎం వద్ద జరిగిన సమావేశంలో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్‌రెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో భార్యభర్తలు మృతి

**చేవెళ్ల, డిసెంబరు 1, ప్రభాతవార్త:** హైదరాబాద్ బీజాపూర్ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్యభర్తలు మృతి చేందిన సంఘటన చేవెళ్ల పోలిస్ స్టెషన్ పరిధిలో జరిగింది. చేవెళ్ల ఎస్ఐ-2 సంతోష్‌రెడ్డి కథనం ప్రకారం శంకర్‌పల్లి మండలం ప్రొద్దటూరు గ్రామానికి చేందిన మేకల లక్ష్మారెడ్డి అయన భార్య భాగ్యలక్ష్మిలు దేవరంపల్లిలోని తోడి అల్లుడి దగ్గరకు తన బ్రీజా కారులో బిడిఎల్ టౌన్‌షిప్‌నుండి నుండి దేవరంపల్లికి వెళ్తుండగా చేవెళ్ల మండలం మీర్జాగూడ్ గ్రామ స్టేజీ సమీపంలోకి రాగానే అడవి పందులు అడ్డురావడంతో అడవి పందులను తప్పించబోయి కారును కుడివైపుకు మళ్లించడంతో ఎదురుగా వస్తున్న లారీ డీ కోట్టింది. ఈ ప్రమాదంలో భార్య భాగ్యలక్ష్మి అక్కడిక్కడే మృతి చెందగా భర్త లక్ష్మారెడ్డిలు తీవ్ర గాయాలపాలు కాగా వెంటనే చేవెళ్ల ప్రభుత్వ అసుపత్రికి చికిత్స పోందుతు మృతి చేందారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చేవెళ్ల ఎస్ఐ-2 సంతోష్‌రెడ్డి తెలిపారు.

## రూ.1.82 లక్షలకోట్ల జిఎస్టీ వసూళ్లు

**న్యూఢిల్లీ, డిసెంబరు 1:** వస్తుసేవలపన్ను (జీఎస్టీ) వసూళ్లు నవంబరునెలలో మెరుగ్గానే ఉన్నట్లు కేంద్రంప్రకటించింది. 2023సంవత్సరం ఇదే నెలతోపోలిస్తే 8.5శాతం పెరిగాయి. నవంబరునెలలో జిఎస్టీ వసూళ్లు 1.82 లక్షలకోట్లుగా ఉన్నట్లు తేలింది. దేశీయ లావాదేవీలనుంచి జిఎస్టీ 9.4శాతంపెరిగి 1.40 లక్షలకోట్లకు చేరుకోగా దిగుమతులపై సుంకాలద్వారా వచ్చే ఆదాయం సుమారు ఆరుశాతంపెరిగి 42,591 కోట్లకుచేరింది. ఇక నవంబరు జీఎస్టీ వసూళ్లు రూ.1.82 లక్షలకోట్లలో రూ.19,259 కోట్లు రీఫండ్స్ జరిగాయి. ఇది గత ఏడాదికాలంతో పోలిస్తే 8.9శాతం క్షీణించినట్లు తేలింది. రీఫండ్‌లను సర్దుబాటుచేసిన తర్వాత నికర జీఎస్టీ వసూళ్లు 11శాతంపెరిగి 1.63 లక్షలకోట్లకు చేరాయి. మొత్తం వసూళ్లు 1.82 లక్షలకోట్లు, కేంద్రజ ఇఎస్టీ రూ.34,141 కోట్లు, రాష్ట్రజిఎస్టీ వసూళ్లు రూ.43,047 కోట్లు, సమీకృత జీఎస్టీ విలువలు రూ.91,828 కోట్లు సుంకాలరూపంలో రూ.13,253 కోట్లువ సూలయింది. మరోవైపు ఈనెల 21న జైసల్మేర్‌లో జీఎస్టీ మండలి సమావేశానికి ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షత వహిస్తారు. తొలుతనవంబరులోనే సమావేశం కావాలని నిర్ణయించినా మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంటు శీతాకాల సమావేశాలకారణంగా వాయిదాపడింది. 2023-24 ఆర్థికసంవత్సరంలో జీఎస్టీ వసూళ్లు రూ.1.60 లక్షలకోట్ల మార్కును దాటడం ఇది ఏడోసారి. ఈ ఏడాది అక్టోబరులో 1.87 లక్షలకోట్ల జీఎస్టీ వసూళ్లు జరిగాయి. తొమ్మిదిశాతం వార్షిక వృద్ధితో రెండో అత్యుత్తమ వసూళ్లుగా ఉంది. 2024 ఏప్రిల్‌లో అత్యధికంగా రూ.2.10 లక్షలకోట్ల వసూళ్లువచ్చినట్లు కేంద్రం వెల్లడించింది.




# గచ్చిబౌలి హోటల్‌లో డ్రగ్స్ పార్టీపై పోలీసుల దాడి

### రూ. 4.18 లక్షల విలువైన ఎండిఎంఎ, ఎల్ఎస్‌డి, చెర్రాస్ స్వాధీనం




సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న డిసిపి వినీత్ తదితరులు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), డిసెంబరు 1, ప్రభాతవార్త:** గచ్చిబౌలిలోని ఓ హోటల్‌లో నిర్వహిస్తున్న డ్రగ్స్ పార్టీ మీద పోలీసులు దాడి చేసి భారీ ఎత్తున డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ పార్టీ నిర్వహిస్తున్న వ్యక్తితో పాటు పార్టీలో పాల్గొన్న అతని స్నేహితులు ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి నిషేదిత ఎండిఎంఎ, ఎల్ఎస్‌డి, చెర్రాస్ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను ఆదివారం మాదాపూర్ డిసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డిసిపి వినీత్ వెల్లడించారు... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయనగరం జిల్లా నీలవతి గ్రామానికి చెందిన గులిపల్లి గంగాధర్(28) విశాకపట్నం పరిధిలోని మద్దెలపాలెంలో నివాసం ఉంటూ స్టాక్ మార్కెటింగ్ చేస్తున్నాడు. కాగా ఇతనికి ఒడిస్సా నుంచి నగరానికి వచ్చి మూసాపేటలో నివాసం ఉంటూ కొరియోగ్రాఫర్‌గా పనిచేస్తున్న కన్హా మోహంతి(24), చందా నగర్‌కు చెందిన అర్కిటెక్చర్ కొందం ప్రియాంకరెడ్డి, క్రిష్ణా జిల్లా గుడివాడ నుంచి నగరానికి వచ్చి మాదాపూర్ హాస్టల్‌లో నివాసం ఉంటూ ఉద్యోగ అన్వే షణలో ఉన్న ఒగ్గిరాల షఖీ(22)లు స్నేహితులు. వీరందరికి క్లబ్బులు, పబ్బుల్లో పరిచయం ఏర్పడింది. కాగా గంగాధర్ సులభంగా డబ్బు సంపాదించడం కోసం బెంగళూరు నుంచి నిషేదిత డ్రగ్స్‌ను నగరానికి తెప్పించి, డ్రగ్స పార్టీ నిర్వహణకు పథకం వేశాడు.

ఇందులో భాగంగా గంగాధర్, కన్హా మోహంతిలు కలిసి బెంగళూరులో ఓ వ్యక్తి వద్ద నుంచి ఎండిఎంఎ, గంజాయి, ఇతర డ్రగ్స్‌ను కొనుగోలు చేసి నగరానికి తీసుకువచ్చారు. అనంతరం గచ్చిబౌలి డిఎల్ఎఫ్ సమీపంలోని కన్హా బోటిక్ హోటల్ రూమ్ నెంబరు 303లో ఈనెల 30వ తేదీన డ్రగ్స్ పార్టీ ఏర్పాటు చేశారు. ఈ పార్టీకి గంగాధర్, మోహంతితో పాటు ప్రియాంకరెడ్డి, ఒగ్గిరాల సఖీలు హాజరయ్యారు. హోటల్ గదిలో డ్రగ్స్ సేవిస్తుండగా సమాచారం అందుకున్న గచ్చిబౌలి పోలీసులు సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులు దాడి చేశారు. గదిలో ఉన్న నలుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు వీరి వద్ద నుంచి 18 గ్రాముల ఎండిఎంఎ, 1 గ్రాము ఓజీ కుష్, 7 గ్రాముల ఇండియన్ చెర్రాస్, 1 ఎల్ఎస్‌డి పేపర్, 6 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

ఈమేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నలుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న కన్హా మోహంతి కొరియోగ్రాఫర్ అని, గతంలో ప్రముఖ ఢీ ప్రొగ్రాంలో డ్యాన్సర్‌గా పనిచేశాడని డిసిపి తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, క్రిస్టమస్, కొత్త సంవత్సరం వేడుకలను పురస్కరించుకొని డ్రగ్స్ పార్టీలు కొనసాగే అవకాశం ఉందన్నారు. ఎటువంటి సమాచారం తెలిసినా పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని సూచించారు. కొత్త సంవత్సరం వేడుకల ఈవెంట్ల కోసం డిసెంబరు 15వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని, పోలీసులు అనుమతించిన పార్టీలను మాత్రమే నిర్వహించాలన్నారు.

**THE SINGARENI COLLIERIES COMPANY LIMITED**
(A Government Company)
Regd. Office: Kothagudem- 507101, Telangana

**E-PROCUREMENT TENDER NOTICE**

Tenders have been published for the following Services / Material Procurement through e-procurement platform. For details, please visit https://tender.telangana.gov.in - or https://sccImines.com

**NIT/Enquiry No. - Description / Subject - Last date and time for Submission of bid(s).**

**E142400197**- Loading, Transportation and Delivering of POB/M-Sand from MOCP plant yards to GDK No.11 Incline, RG-1 area for a period of 2 years - **19.12.2024 - 15:00 Hrs.** **GM (MP)**

**EST24O0079** - Procurement of sensors for oxygen analyzers in Hydrogen Generation plant at STPP, Jaipur, Mancherial, Telangana - **17.12.2024 -12.01 P.M.**

**EST24O0082** - Procurement of D-LINK make Media Converter to STPP, Jaipur, Mancherial, Telangana - **17.12.2024 -12.01 P.M.** **ED (HOP), STPP**

**NIT/Enquiry No. - Description / Subject / Estimated Contract Value - Last date and time.**

**APA/CVL/ET-53/24-25**- Maintenance of filter beds at Adriyala shaft of Adriyala Projects Area for the years of 2024-25 and 2025-26. Godavarikhani, Peddapalli (Dist), Telangana (State) - **11.12.2024 - 04.30 PM.** **DGM (Civil)/RG-III**

**BHP/CVL/ET-44/2173/2023-24, Dt: 05.11.2024 (4th Call)** - Arresting roof leakages by providing 2mm thick APP sheet membrane for quarters and public buildings at Krishna and pilot colony, Bhupalpalli Area - **Rs. 37,43,048/- - 10.12.2024 - 04.30 P.M.** **DGM (Civil)/BHPL**

CRP/CVL/KGM/TN-68/2024-25, Date.23.11.2024 - Supplying, laying and jointing of DI water supply pipe lines from (i) Cone raw water sump to New Gouthampur filter beds at Rudrampur (ii) New Gouthampur filter bed to 1,000 KL OHSR at Rudrampur (iii) OHSR to New MD type quarters including distribution lines to Rudrampur colonies (iv) Ramavaram 2 Incline filter bed to 3 Incline filter bed at Kothagudem Area, Bhadradri Kothagudem Dist. Telangana State. Rs. 4,20,66,072/- - **09.12.2024 - 04.30 PM.** **GM (Civil)**

**PR/2024-25/ADVT/MP/STPP/CVL/BHPL/RG-III/67**

**DIPR.NO. 7341-PP/CL/ADVT/1/2024-25, DT: 30.11.2024**

